వేగిప్రొద్దు తలంపులు

గరిమెళ్ల సత్యనారాయణ

పున్నమ మొన్ననే గడచిపోయెను నేడు తృతీయ చందురుం
డెన్నగ వెల్గి రేయితటి నెల్ల మనోహరరీతి, నిప్పుడే
వెన్నునుబోలు మబ్బుతెర వెన్కకుఁబోయి మొఱంగిరాడు ఆ
తెన్నును గాచుకో మనకుఁ దీరిక యిప్పుడు లేదు చూడదే!
సన్ననిదీప మొండు పలుచ న్వెలిగించినయట్లు, అందమౌ
మిన్నున భూమినుండి నునుమిణ్గురుపుర్వున బోలె కాంతి యొం
డన్నుకవచ్చి అప్పటికి నప్పటికే మెయిపెంచి యొప్పునై
చెన్నగు లక్కలేపనము చేసెను తూరుపుటంచు నెల్లెడన్

ఎక్కడనుంచి తెచ్చితివి ఇట్టి మనోహరకాంతిపుంజ మో
తెక్కలికాలమా, రుచుల తీపులు, పేశపు మేలివాసనల్
ప్రక్కలరంగులుం జిగురు పల్లవజాలమునుండి చిల్కుచున్
లెక్కకు మీఱి, ప్రాణులకు లీలలు నించుచు, తోట నెల్లెడన్
చిక్కగ పండు నామ్రఫలసీమల యామనిగాని, మానవుల్
ముక్కులుమూసి కాళులకు మోకులుకట్టుక డిగ్గి యిర్దెసల్
రెక్కలు చాచుచుం దడవిరేవులు చేర్పకముందు చీకటుల్
పిక్కటిలంగనీక మెఱపించుచు వారినిధీగుహావళిన్
నిక్కపుజేవురు ల్మెరపు నెత్తురత్నము లేని, సందెలన్
రక్కసిగొంగ దుర్గ మధురంబుగ నాథుని గూడి నాట్యముల్
ద్రొక్కెడివేళ, నారదుడు తుంబురుడు న్మరి భృంగి నందియున్
చక్కటి కింపుగూడునటు చక్కగ బాడి మృదంగవాదనా
ఘక్కి గుహాంతరంబుల సొబంగు ప్రతిధ్వని నించువేళ, వెం
దిక్కున ధాతురాగములు దట్టముగా సవరించు నోషధుల్
నెక్కొను పశ్చిమాచలపు నిర్మలరేఖలుగాని, మాకు నీ
దృక్కమనీయత ల్గలుగజేయవటంచును జాటిచెప్పెదన్

ఇందునిభాస్యయైన శశి యీమధుమాసనవోదయంబునన్
పెందల నాథుకంటె మును పే తెలివింగొని, సెజ్జ వీడి, యే
సందడి లేనివేళ నొకసన్నని దీపము పెట్టి తూరుపుం
బందిరియందు, నెత్తురు మంటల నీరము గ్రాగబెట్టి, మే
యం దలమంగ కుంకుమము లక్కడనక్కడ చక్కబెట్టి, బల్
చందురుకావిచీరయును సాంద్రపు కెంపుల భూషణంబు లిం
పొందగ నొక్కమూల మెఱపు ల్తులకింపగ బ్రోవుపెట్టి, ఈ
మందమరుత్కిశోరములు మాయముకాకయమున్న, వెల్తురుల్
చిందుచు దొంగప్రొద్దుతెర చించుక యించుక గాంచుమున్న, ని
ష్పందహిమంబుక్రింద దలనంటుకొనంగను బూని యేమొ యీ
చంద మొనర్చెనంచు దలచం గనువచ్చును మాకు నియ్యెడన్

ఈదిన మేమిపుణ్య మొనరించెనొ, ఉత్తమలగ్నయుక్తమో,
లేదొకొ వర్జ్య మొక్కటియు, లేమలు కోర్కెలు దీర్చు నోములన్
బ్రోదిగ జేయ సత్ఫలము పొందుట నిక్కవమొక్కొ? కానిచో
ఖేదము లేని యీవెలుగు క్రీడల వన్నె లవేడ? భూమిపై
నీడలు గ్రమ్మ నెత్తురగు నిర్మలమౌ ప్రతికాంతు, లాకుల
ల్లాడగ మెల్లమెల్లగ విహారమొనర్చెడి మందమారుత
క్రీడలు, వే ప్రొద్దున జరించెడి పాంథుల చిత్తపద్మముల్
వీడి ప్రమోద మొందవ విసువీథి ననూనప్రశాంత, మేడ?

ఈ

జాడలు గాడ "నీశ్వరుని సంస్తుతిసేయగ నిచ్చయున్నయో
బాడబులార, వేగ విరిపాన్పుల వీడ రదేమి! సంఘముల్
చీడలుపొంది లేమిడిని చిందరవందరలై నశింపగా,
పీడలలో సనాతనపవిత్రములైన మనోజ్ఞకర్మముల్
పాడయి యాత్మగౌరవము భస్మముగాగ, పవిత్రజాహ్నవీ
తోయములందు స్నానము యథోచితరీతి నొనర్చి, ఆగమా
ధ్యాయముల న్మహేశ్వరుని ధ్యానమొనర్చి మనంబులందు ని
ల్లై యెఱుపైన రంగుల నటించెడి దివ్యదిదీతి (?) గాంచగా
నాయతు లింక గం" డనుచు నాత్మహితంబుగ వీనువోయిలో
కూయుచునట్టి యాప్రకృతి కొమ్మ వహించు రహస్యదీనకా
షాయకళాప్రకాశమని సారెకు దోచుచునుండు నెంతయున్

ఇయ్యెడ నీమనంబున రమించెడి మోహనభావమైనచో,
తొయ్యలి, యెల్లఱుం గనుల తొంగలిరెప్పలు విప్ప నప్పుడే,
వియ్యములందుచుం గనుల వేకువనిద్దురలల్లినప్పుడే,
కయ్యములాడి సెజ్జల చొకాటముగా శయనించనీక, యీ
పయ్యరశైత్యము న్గలప బైపడి, చీకటిపట్టు లన్నిటిన్
వ్రయ్యలుచేసి, భాస్కరశిరఃప్రకిరీటమకీచివల్లికల్
చయ్యన భూతలంబున ప్రచారమొనర్చక యుండునప్పుడే,
ఇయ్యకలంకరూపము ధరించిన నేమనునమ్మ!

కానలం

దియ్యగఁబాడుపిట్టల బుతి న్వినవోచిన కర్ణ మెయ్యదో;
కొయ్యల గొండల న్నదుల గూడితమైన రహస్యభావకున్
ఇయ్యది యర్థమంచు వచియింపగనోర్చి నజ్ఞాన మెయ్యదో,
ప్రొయ్యని మంటబోలె తనుపుంజములందున డాగి, దృశ్యమై
ఉయ్యెలపోల్కి నూగెడి సముత్కటసృష్టికి నెల్ల మూలమై,
వియ్యమువిందు, కుంచితము విస్తృతము, న్మరణంబు జన్మమున్
కయ్యముపొందు, లేమియును కల్మియు, బాధ సుఖంబు, పుత్రకుం
డయ్యెయు, జీవి జీవితమునై యొకటై పలునై వెలుంగు నా
దయ్యముతత్త్వముం గను యథార్థసనాతనయోగి మెయ్యెవో
అయ్యది తక్క నీపలుకు లాత్మహితంబుగ విందు రెవ్వరో?

నీతల పెద్దియైన, రజనీహర కింశుకవర్ణినీ, మముం
బ్రీతుల జేయు చిట్టిలనె పిద్దగుప్రొద్దు వసింతువేని, మా

చేతుల నెత్తి వందనము చేయుచు క్రిందికి డించమమ్మ, ఓ నాతిరో మేము మాచపలనై జన్మకొద్ది వచించుటంతె మా కూతలు వందనంబు లొక కొంచెము లక్ష్యమె నీకు ? పేదవే ? భూతలమందు నెందఱో కా పుణ్యులు ప్రత్యుపదాన మొల్లకే నీతరుణంపురేఖలను వీక్షణచేసి నుతించినారు, నీ పూతసరిజ్ఝరంబులను పొల్పుగ మున్గి తరించినారు, త్వత్ స్ఫీతవిధిక్రమంబును పవిత్రులరై తలదాల్చి ముక్తికాం తాతిలకంబుతోడను నితాంతసుఖంబున దేలినారు మా చేతలు నీకు జూడ నొకచింతనపాత్రములొక్కొ ? ‘పొండొహో ఘాతకులార’ యంచు కుడికాలున దన్ని తొలంగినట్టు లో శీతకరాననా, యెఱుపు చిహ్నము లెల్ల నిటట్టు రాల్చి, క్రో ధాతతదేహవైన వివిధంబుల నెఱ్ఱగ నోట మాని, అ య్యో! తరుణంపు పెర్పుల నధోగతి గూల్చెడునట్టి బంగరుం పూతల నెత్తియెత్తి, పసుపుంబసమై నలుపెక్కి యాతపో ద్ధూతవ యైతి విట్టివ మతుల్ భ్రమియించినవారి చర్యకా

గట్టిగ నొప్పుకొందు లతికావిభికోమలదేహ, ‘తూరుప్రం బట్టము కట్టుకొమ్మనియు, బంధక మెట్టిది వచ్చెనేని నీ పట్టును వీడవద్దనియు, పామరులైన మదీయసాదృశుల్ మట్టుగ మోదమంద సరళంబుగ బింబఫలంబుపోల్కి నీ విట్టులనుంటె యొప్పనుచు నేను వచించుట మూర్ఖమంచు, బల్ కట్టిడి స్వార్థబుద్ధియని, ఘాతుకమంచు, యథేచ్ఛ కాలమున్ నెట్టన వాహినీగతిని నేరుగ బోవగనీక త్రోవలో గుట్టలు నానకట్టలును గూర్చిన ద్రోహ’మటంచు నైన నా యట్టి డెవండొ మూర్ఖుడన ‘యాగుము వేగని, నేను నిన్ను నా చుట్టముపోల్కి జూచుచును సొంపులు నింపులు దాల్తు’ నన్న, ఆ మట్టున కోపమందుట భ్రమంబొ నిజంబొ వచింపజాల నీ దెట్టులనైన నైజముగ నింతటి యందపుకత్తెవైన యో బొట్టియ, నీవిటుల్ పసిడిభూషణము ల్దరియించుబుద్ధి చే పట్టిన, సుందరత్వము కపాకరణం బిక వేఱయున్నదే!

అందము లేకయున్నయెడ నాదటచంద మొకింత కల్గగా కొందఱు పైడిభూషలొక కొన్నిటి దాల్చిన, మేలివాసనల్ పొందనిపూవుల న్సొగసుపుట్టగ తోరణగట్టి వాసికల్ వింగుగ మీదమీద నొకవింతగ చందన మింత జల్లినన్, మందులు గోతుగా మనసుమల్చి విమర్శనచేయకుంటచే ముందటికంటె నందమును మోదముగుల్కు టొకింత నిక్కమే, సందియ మేల ? ఐన, సహజంబగు నందము సౌరభంబు ని ష్యందమునౌదు చుట్టును ప్రచారముచేసెడి పూవ్రబోండ్లకున్, కుందసరోజజాతిముఖ కోమలసూనబళిచ్ఛపాళి, కా నందముకల్గ భూషలు ఘనంబగు వాసన లల్ల గోరివన్; డెందము కింపుగూర్చెడి కడిందిమనోహరనైజరూపమే కుందుట, తొంటివాసనకకాపికయాట యొఱుంగరాదొ! ఆ చందమయయ్యొ నీవరుస! చక్కని యొఱ్ఱిడనంబుతోడ తృ ప్తిం దలదాల్చబోక పురవీథులబోవు వెలందులట్టులే కుందనపున్మలాము పయి గోరికపుట్టెను నీకు గావునన్ కెందలిరాకు బోడి! కిలికించితత్వత్కమనీయదీధికుల్ చందురు పెండలంజిలక జాలక భూమిని, మాసిపోయి, యిం దిందిరనీలికాంతులు మగించి పయిం బ్రవహించి, పద్మినీ వందితుడైన భాస్కరుని పాళములం బడనయ్యొ నీ కమో!

ఎంతటివారి కెంతటికి నీవ్వదు కాంచనవాంఛ! నిచ్చలున్ శాంతతపోవనంబులను సర్వసుపర్వులు ముచ్చటందవృ త్తాంతకు డాత్మ గుంది సతతంబును నాకవిగాసినిపదా క్రాంతుడెయౌచు యోగగుణఘాతక దక్షకమ్రారయంత్రముల్ చింతలుచేయ, దేవతలు చెంతనె నిల్చి వరంబులీయ, భూ కాంతులు వారి యానములకై మడుగుల్ రచియింప, వారి సి ద్ధాంతములన్నిటిం జనుల యాచరణంబుల కాజ్ఞలీయ, ని శ్చింతగ సర్వసంగితులు చిత్తములం దిలకించు విప్రులన్ పంతముబట్టి యైహికపిపాసల కీడిచి, పావలౌకు దే వాంతనరాంతకార్యముల కాయతులం బొనరించి స్వార్థదే శాంతరులైనవారల ప్రచండదయాయుతభిక్షుకై చెయిం గొంతుక జాచునట్టి చెనుకు ల్నిజదేశవిఘాతకుల్నిజం బింతయు లేని కల్లల గడించిన పుష్కలసత్కీర్తిసం క్రాంతుల జేసి భూతలిని కల్మషరాసికి నెల్ల వీరలే ప్రాంతములంచు నాగరకరాజ్యము లన్నిటియందుం జూపి శే లింతలుచేసె, నింకను రచింపగజాలని దెద్ది దానికిన్ ?

విక్రమసూచకంపు మగనెంత్రుక లూడగ, గొల్లభామకున్ వక్రముకాక బారెడు సొబంగున మించెడి యాచలట్టులన్ ఆక్రమణంబొనర్చి మొగమల్లయు గ్రమ్మెడి పేడిమీసముల్ చక్రములట్లు ద్రిప్పుకొని సారెకు వీథుల ద్రాలి మేమె మీ యుక్కటులెల్ల బాపెడి యహీనపరాక్రమ ముంకువార మీ దిక్కున పారబోయుడు మదిం జెరయోచన లెవ్వి లేక మీ యొక్కఘనంపు వోటులని యూరక బల్లలుకొట్టి యార్చి; ఏ యొక్క సమస్య పట్టియును నోడుటతప్ప యెఱుంగకుండ, అ మ్మక్క! శిరంబు వంచుక గృహంబుకు వచ్చుచుగూడ దృప్తితో జక్కగ గూరుచోక, సరసంబుగ పొగలుపెట్టి యద్దముల్ ముక్కల దిద్దుకొంచు, మొగమోటపు మోటరు లెక్కి, యింటిలో గ్రుక్కెడు గంజి లేక సతి కుందుచునున్నను నున్న ద్రవ్యమున్ రెక్కలుచాచి జల్లుచు, హరీ యని శుష్కమనోరథంబులన్ సొక్కుచు సోలుచుండు గడుసుందనపుం దలలేని గౌరవం బక్కఱలేని ద్రవ్యయుత యాచకపాళినిగా నొనర్చె నీ

చక్కని హిందుదేశమున శౌర్యముతో వసియించు నీడులన్
అక్కలకంటి కింక నహహా రచియింపగరాని దెద్దియో!

గొంతుకనెత్తి యిట్టి చెకుసుల్వదియించుట పాడిగాదు నా
యంటివాని, కమ్మ! చెవియల్లన నిచ్చుట పాడిగాదు నీ
యంతటి లోకమాతకు, సహాయముచేసి మరల్చలేని యీ
చింతలతో ప్రయోజనము చేరుట యెట్టుల! యూరకుండకున్
శాంతిములేక యున్కి విరసంబుగ ప్రేలితి, నిట్టినెల్ల నో
ర్కొంతయు నీకు క్రొత్తలో? ఎఱింగియుఁజూపెను కాంచనంబుపై
సంతసమంబ బయల్పఱిచి చయ్యన బల్వనవైతి, నిట్టిస
త్యాంతిపథంబులం గయికి దక్కిన పచ్చదనంబు నిచ్చలున్
జెంతనె యుండనంచు సరసీరుహలోచన, నిక్కవంబుగా
మంతనమందు నెంచితివె మాయయటంచు నెఱుంగవైతివే?

నల్లని మేఘముక్కటి ఘనంబుగ గాచుకయుండుసుమ్మహో
పల్లవపాణి, యోగ్యపథవర్తుడు కాని ధనాఢ్యు కొంపపై
నల్లుక యెల్లవేళలను నవ్యముగా నరుణంబుగా లతా
పల్లవశోభితంబుగ శుభప్రదకార్యకలాపమాధురీ
సల్లలితంబుగా, విమలసంతతులింతులు వింతవింతలౌ
వెల్లువసౌరభంబుల స్రవించుచునున్నను దానికెప్పుడే
యల్లరివచ్చునో యెఱయునాతడు లేదుసుమీ జగంబునన్

పుడమిని నిన్ను మించి ధనపూర్ణుడు శోభనవంతుడెవ్వడో!
ఎడపక నీకె యిట్టిగతి యీయెడ మూడిన, మూడకుండునే
చెడుగుల, కైన నీశ్వరుని చిత్రవిచిత్రపుటాటలన్ శుభం
బడరెడు మంచిపల్లనని హానియె కూడును వేలుపట్లనం
చడరక చెప్పజాలము సహాయమె తప్ప తలంప నెప్పుడే
బడుగునకైన, నీ కిపుడు పట్టిన దుస్థితి నాకు కన్నులం
బొడమగజేయు బాష్పములబొట్టులు, ఐనను మంచివారలన్
పిడుగులతోడ నీశ్వరుడు పిండియొనర్చునటంచు చెప్పుటల్
తప్పని యట్టులుండెగ యథార్థము నందియుకాదు ఈశ్వరుం
డెప్పగిదిం జరించునో శోయించుకయైన నెఱుంగకుంట ఆ
యొప్పులకుప్ప చర్యలకు నొప్పుగ టిప్పణమొండు వ్రాయగా
విప్పగ శక్తిలేమి వినువీథిని కొండొక మబ్బు నల్లగా
కప్పిననేమి? భాస్కరుని కాంతులు కమ్మగ గ్రమ్మ, నింగిపై
నిప్పటిదాక కన్గొనగనీగని నూతనస్వచ్ఛఘుస్రమున్
విప్పి, మనోజ్ఞమైన హరివిల్లును ముందు దవిల్చి, ప్రాణముల్
తెప్పిరిలంగ, జంతువులు తిన్నగ ప్రాకృతకర్మమత్తులై
యిచ్చ జరింప, సృష్టిసరసీరుహపాదయు నొక్కమెట్టు దా
వచ్చినయట్టు లొక్కతిథి వన్నెగ వెల్గుచునుంట కంట బల్
ముచ్చటకాదె యెట్టిగతి మూర్ఖునకైనను ఎల్లకాలమున్
కుచ్చులుగట్టి యెత్తిగను కూర్చొనెడన్ దొలిగట్టుచెట్లపై
పచ్చనికొమ్మ యీయెలల, బాపురె! పచ్చలు ల్పువేల? యీ
వచ్చెడి ప్రొద్దదేల వరవర్ణినినై యొసగంగనేనె? ఈ
లచ్చియె మేలటంచు జటిలంబుగ నెంచుట భోగభాగ్యముల్
మ్రుచ్చిలగోరు మానవులమో స్తరుగాని, సుశీల! లీల! నీ
లక్షణ మింతకాదని బలంబుగ జాటెదసుమ్మ నమ్ముమీ!

దేవునివెన్క దేవునిగతిం జరియించెద వీవ కావె! నీ
చేవకు నింతయంతనుచు జెప్పగనేర్చినవార లేరి? నీ
శేవయె యెల్లప్రాణులకు శేవయొసంగును చిత్రవర్ణముల్
క్రోవలుదీసి యొయ్యెలల కోరకితంబగునేని, తీయనౌ
తావులు భూతలంబునను తాండవమాడుచునుండునేని, ఏ
రేవున, తోటలందు, నిబిరీసశిశిగ్యుతియందు శైత్యముల్
ప్రావమునొందునేని, చతురంబుగ బుట్టుచు బెద్దయౌచు, సం
ఖ్యావితతంబుగా ప్రసవగర్వమునందుచు, కాలపద్ధతి
శ్రీనిధి ప్రాణము ల్దొరగి శీర్ణములై లయమందు లీనమై
జీవనబీజ మెల్లెడల జిందులుద్రొక్కుచు నుండునేని, ఈ
బోగమదెల్ల నోతలిరుబోడిరో నీయది కాదె! నీకుగా
త్యాగముచేయు నేనరుడు త్వత్కరుణాదరదత్తసత్వమున్,
రోగము వాని జూచిన తిరోహితమైచను సర్వశక్తులున్
స్వాగతమిచ్చి వాని శిరసావహితాజ్ఞుని జేయు కోరికన్
జాగరకస్థితి న్మెలగి సాగగ తగ్గగజాలియుండు ఏ
రాగముకాని ధర్మనగరంబున కడ్డము నిల్వకుండ, స్వే
చ్ఛాగమనంబు నాపెడి ప్రచండసుశృంఖల మౌను కష్టముల్
మూగియు వాని మోసమును ముట్టగజాలవు ఎట్టిసౌఖ్యముల్
లాగవు కేవలంబగు విలాసపు కూపములోని కిద్దెఘూ
మీసురుగోళమందునను, మించుగ బోధనచేయుచున్న యు
ద్యోగము నీదియందు మది నూహయొనర్తును

మానవాళుల్
డేగలబోలు కోర్కుల కడింది నఖంబుల జిక్కకొన్న, ఆ
భోగభవత్కపోలముల బోయెడి బాష్పము లప్పుడెప్డు కా
లాగురుధూపమేఘముల నల్లి, ధరాతలి జారి, జోరుగా
సాగరముం గనుంగొనగసాగెడి వాహినులౌచు దోచెడున్

నేటికి గాకయున్న, తరుణీమణి, రేపటికైని నీపనుల్
నీటుగ దీరునంచును గుణింత మెఱింగినచో నెఱుంగనౌ
పోటరిబంటులై యెదురుపోరుటకాదుగదమ్మ నీకు, బా
హాటముగాగ నీదెసరయంబున మళ్లగ శక్తిలేమి పో
రాటమునం దశక్తికి పరాభవము న్విజయంబు శక్తికిన్
బాటియెగాదె! లేనియెడ పావనశక్తికి శక్తి యేడ? ఈ
మాట నెఱింగిరేని, అనుమానము గల్గునె యేరికేని నీ
ధాటికి సర్వమంగళవిధానము కూడుటయందు సోదరీ!